# పాపం వినాయకం

## పి. లక్ష్మి

వరుడు కావలెను-

"ప్రభుత్వ రంగ సంస్థలో పని చేస్తున్న అయిదడుగుల మూడంగుళాల పొడవు గల 33 సం॥ల యువతికి ఉన్నతోద్యోగి అయిన వరుడు కావలెను. కుల పట్టింపు లేదు."

పైన పేర్కొనబడిన అర్హతలు గలవారు ఈ క్రింది అడ్రసుకు ఫోటోతో సంప్రదించగలరు.




ప్రకటన చదువుతూనే ఉబ్బితబ్బిబ్బయ్యాడు రఘు. ఇన్నాళ్ళకి వినాయకం సమస్యకో పరిష్కారం దొరికిందని ఆనందంతో పొంగిపోయాడు. ఇంత కాలం తనకి ప్రకటనలు చూడాలనే ఆలోచన రానందుకు తనని తానే తిట్టుకున్నాడు.

తన ఈ ఆలోచన లేమి వల్ల 36 ఏళ్ళు పైబడినా పాపం వినాయకం బ్రహ్మచారిగానే మిగిలిపోవాల్సి వచ్చిందని తిట్టుకుని బాధపడ్డాడు...

ఇప్పటికైనా తనకీ ఆలోచన వచ్చినందుకు తనని తానే అభినందించుకుంటూ...ఆఘమేఘాల మీద ఈ శుభవార్త వినాయకం చెవిని వేయాలని అతని ఇంటికి బయల్దేరాడు రఘు.

వినాయకం తలుపు తీస్తూనే అమాంతం వాటేసుకున్నాడు రఘు. తన కౌగిలిలో ఉక్కిరిబిక్కిరై ఊపిరాడక కొట్టుకుంటున్న వినాయకాన్ని పట్టించుకోకుండా-

"ఈ నాటికి నీ కలలు ఫలించి నువ్వో ఇంటి వాడివి అయ్యే శుభఘడియ ఆసన్నమైందిరా వినాయకం" అని మిత్రుణ్ణి పట్టుకుని కుదిపేశాడు.

అర్థంకాక అయోమయంగా చూస్తున్న వినాయకంవైపు గర్వంగా ఓ చూపు విసిరి జేబులోంచి ప్రకటన తీసి చదవడం ప్రారంభించాడు రఘు...

ప్రకటన పూర్తవుతూనే వినాయకం నుంచి ప్రశంసల వెల్లువ ఎదురవుతుందని ఆశించిన రఘుకు-ప్రతిగా సమాధానం కూడా రాకపోవడంతో ఖంగుతిన్నాడు. ఇంతకీ సదరు శాల్తీ ఉందా? లేదా? అన్న అనుమానం వచ్చి చుట్టూ పరికించి చూశాడు రఘు.

శూన్యంలోకి దృక్కులు సారిస్తూ దీర్ఘంగా నిట్టూర్పులు విడుస్తూ దూరంగా కిటికీ దగ్గర నిలబడి కనిపించాడు వినాయకం.

పరిస్థితి అర్థం అయింది రఘుకు.

వినాయకం గుండె మళ్ళీ చెదిరిందన్నమాట అనుకున్నాడు. పెళ్ళి గురించి ఏ వార్త విన్నా ఇలా కావడం మామూలే వినాయకానికి.

గత కొన్నేళ్ళుగా వివాహ విషయంలో చేదు

[illegible] చూసిన వినాయకం ఇలా [illegible]లో తప్పేమీ లేదనుకున్నాడు రఘు.

ఆ స్థితిలో వినాయకాన్ని చూసిన రఘు గుండె కరిగి నీరయిపోయింది.

"పాపం! వినాయకం" అనుకున్నాడు.

వినాయకానికి ఆ పేరు ఎవరు పెట్టారో కాని భవిష్యత్తులో అతను సంతరించుకోబోయే రూపాన్ని ముందుగానే ఊహించి ఆ పేరు పెట్టారా అన్నట్లు అతనికి చక్కగా సరిపోయింది...

వినాయకుడిలా పెద్ద బొజ్జ...భారీ శరీరం...కాస్త ముందుకు పొడుచుకు వచ్చినట్లుగా కన్పించే పళ్ళు తల మీద పలుచగా అక్కడక్కడ పరుచుకున్నట్లుగా కనిపించే జుట్టుతో చిన్నసైజు విఘ్నేశ్వరుడిలా ఉంటాడు వినాయకం.

పెళ్ళి గురించి ఎన్నో తీయని ఊహలు దాగి ఉండేవి. వినాయకం మదిలో. తన అనుంగు సహచరిని మోటార్‌బైక్ మీద కూచోబెట్టుకుని 'అందాజ్' సినిమాలో రాజేష్‌ఖన్నాలా...జిందగీ ఏక్ సఫర్ ఏక్‌సుహానా అని పాడుకుంటూ ఝామ్మని తిరగాలని- ఉత్తుంగ తరంగాలతో ఎగిసిపడే సముద్రపుటొడ్డున ప్రేయసి ఒడిలో తల పెట్టుకుని-

ఆమె ముంగురులతో ఆటలాడుకోవాలని చిరు సిగ్గుతో ఆమె అందించే చిలిపి ముద్దులు అందుకోవాలని ఇలా ఎన్నో తీయని ఊహలు దాగి ఉండేవి అతని మదిలో.

తన కలలు సాకారం చేసుకోవాలనే తపనతో ఉద్యోగంలో చేరుతూనే మోటార్‌బైక్‌కు ఆర్డరు ఇచ్చేశాడు వినాయకం.

చక్కని ఇల్లు అద్దెకు తీసుకుని-దాన్ని అందమైన ఫర్నిచర్‌తో నింపేశాడు. రాబోయే ఇల్లాలు ఎటువంటి ఇబ్బంది పడకుండా కావలసిన గృహోపకరణాలు అన్నీ కొనేశాడు.

ఇక ఇల్లాలు గృహప్రవేశం చేయడమే తరువాయిగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని-

రాబోయే తన హృదయేశ్వరి కోసం ఎదురు తెన్నులు చూడడం మొదలు పెట్టాడు. తన లాంటి ఎలిజిబుల్ బ్యాచిలర్ కోసం ఆడపిల్లల తండ్రులు క్యూలో నిల్చుంటారనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో తనుగా ప్రయత్నించకుండా కొంతకాలం పాటు వారి కోసం ఎదురు చూశాడు.

కాలం గడుస్తున్నా వాళ్ళు వచ్చే సూచనలు కనిపించక పోవడంతో తన అభిజాత్యాన్ని కాస్త విడిచిపెట్టి ఓ మెట్టు దిగి పెళ్ళిళ్ళ పేరయ్య ద్వారా ప్రయత్నించి చూశాడు. అదీ బెడిసి కొట్టడంతో తికమక పడ్డ వినాయకం మొదటిసారిగా అద్దంలో తన ప్రతిబింబాన్ని పరిశీలించి చూసుకున్నాడు. తన రూపం తననే భయపెట్టేలా ఉండడంతో కారణం అర్థమై పెళ్ళి ప్రయత్నాలు విరమించుకున్నాడు. అప్పట్నుంచి పెళ్ళికి సంబంధించిన ఏ వార్త విన్నా, చదివినా దేవదాసులా ఓ విషాదకరమైన నవ్వు చిందిస్తాడు. తనలోని విషాదాన్ని అవతలి వాళ్ళు గుర్తించేలా...


భుజాలను కుదిస్తూ-తానున్న ప్రదేశాన్ని విడిచి దూరంగా ఓ మూలగా అందుబాటులో ఉన్న కిటికీని వెదుక్కుని దాని ముందు నిలబడి శూన్యంలోకి చూపులు సారిస్తూ బరువుగా నిట్టూర్పులు విడుస్తూ ఉంటాడు.

ఇప్పుడు అదే చేశాడు వినాయకం.

రఘు ప్రకటన చదవడం పూర్తవుతూనే ఓ మూలగా కిటికీని వెదుక్కుని నిట్టూర్పులు విడవడం ప్రారంభించాడు. వినాయకాన్ని ఆ స్థితిలో చూసిన రఘు గుండె బేజారైంది. తమకంతో కళ్ళు చెమర్చాయి.

తనకే ఓ చెల్లి ఉంటే వినాయకాన్ని ఓ ఇంటి వాణ్ణి చేయకపోదునా? అని కలత చెందాడు. తనకో చెల్లిని కని ఇవ్వని తల్లిని తిట్టుకున్నాడు. వినాయకంలో ఈ ఆవేదనని పోగొట్టి ఎలాగైనా అతన్నో ఇంటి వాణ్ణి చెయ్యాలని ప్రతిన పూనాడు రఘు. అందుకు ఏమైనా చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. వినాయకం నుంచి అనుకూలంగా ప్రతిస్పందన రాకపోయినా ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్ అన్న సూక్తిని అక్షరాలా నమ్మే రఘు మొదటగా వినాయకం ఫోటో పంపకుండా అతని విద్య ఉద్యోగ అర్హతలను పేర్కొంటూ ప్రకటనకి సమాధానం రాసి పంపాడు. వ్యక్తిగా వినాయకం వివరాలను విన్న ఎవరూ కూడా అంత త్వరగా అతన్ని వదులుకోవడానికి ఇష్టపడరని రఘుకు తెలుసు. మానవ మనస్తత్వంలోని ఆ బలహీనత మీద ట్రిక్‌ప్లే చేశాడు రఘు. అతని అంచనాలు కరెక్టేనని రుజువు చేస్తూ వారం రోజులు తిరక్కుండానే సమాధానం వచ్చింది. వివరాలు పంపినందుకు సంతోషమని కాకపోతే ఫోటో పంపనందుకు చింతిస్తున్నామని, ఫోటో పంపగలందులకు ప్రార్థిస్తున్నామని కోరుతూ వచ్చింది. ముసిముసిగా నవ్వుకున్నాడు వినాయకం. భూమి గుండ్రంగా ఉందని మరోసారి నిరూపితమైనందుకు నవ్వు వచ్చింది. ముందటి ప్రయత్నాలు తీరులోనే ఇదీ సాగుతుండడంతో ఫలితాన్ని ఊహించడం అతనికేం కష్టం లేదు. తననో ఇంటి వాణ్ణి చెయ్యాలన్న తపనతో రఘు పడుతున్న నిరర్థకమైన శ్రమకు జాలి పడ్డాడు వినాయకం. రఘు ప్రయత్నాల పట్ల ఎటువంటి ఆసక్తి చూపకుండా నిర్లిప్తంగా ఆఫీసుకి వెళ్ళి వస్తున్నాడు వినాయకం. తను చేసే ప్రయత్నాల పట్ల చిన్న చూపుతో ఉన్న వినాయకం ప్రవర్తన తన అహాన్ని దెబ్బ తీసినట్లుగా ఫీల్ అయి ఎలాగైనా ఈ ప్రయత్నంలో సఫలీకృతుడై అతన్నో ఇంటి వాణ్ణి చేసి శభాష్ అనిపించుకోవాలని పట్టుదల పట్టాడు రఘు. దాన్నో ఛాలెంజ్‌గా తీసుకుని తన ప్రయత్నాలు ప్రారంభించాడు. అందులో భాగంగానే తను ఆలోచించి పెట్టుకున్న మొదటి పథకాన్ని అమలులో పెట్టాడు రఘు.

వినాయకం కుటుంబంలో ఎవరికీ ఫోటో తీయించుకునే అలవాటు లేదనీ ఫోటో



తీయించుకోవడం వాళ్ళకి అచ్చిరాదని ఇలాంటి సందర్భంలోనే ఆనవాయితీకి విరుద్ధంగా ఫోటో తీయించుకోబోయిన వాళ్ళ తాతకి చచ్చినంత పనయిందనీ, అందుకే ఫోటోతో సంప్రదించలేకపోయామని క్షమించమని రాసి పడేశాడు.

సంగతి అర్థం అయిందనీ, వధూవరుల వయసు దృష్ట్యా పెళ్ళి చూపుల వంటి తతంగం అర్థరహితమని భావిస్తున్నామని, ముహూర్త నిర్ణయంతో శుభలేఖ పంపుతున్నామని పెళ్ళికి తరలి రమ్మని కోరుతూ ఆహ్వానం రావడంతో ఎగిరి గంతేశాడు రఘు. పెళ్ళివారి ఔదార్యానికి మనసులోనే జోహార్లర్పించాడు రఘు. తన సమస్యని మరింత సులువు చేసినందుకు ఎంతగానో అభినందించాడు.

పెళ్ళి వారి నుంచి అందుకున్న ఉత్తరంతో వినాయకంలో కోర్కెలు చిగురించాయి. జీవితంలో ఇక జరగదనుకుని ఆశ వదులుకున్న పెళ్ళిని నిజం చేస్తున్న రఘుపట్ల కృతజ్ఞతతో మనసు నిండిపోయింది వినాయకానికి. రఘు వద్దంటున్నా వినకుండా అతనికో చక్కని స్కూటర్ ప్రజంట్ చేశాడు.

పెళ్ళి సంగతి తెలిసిన దగ్గర్నుంచీ ఆఘమేఘాల మీద తేలిపోతున్నాడు వినాయకం. మనసు ఆనందార్ణవం అయి స్వర్గసీమలో విహరించటం మొదలుపెట్టింది. తన ప్రేయసితో తను గడపబోయే మధుర క్షణాలు గుర్తొచ్చి



## పాపం డినో

'రాజ్' చిత్రం సూపర్ హిట్ అయిన తరువాత బిపాసా బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. దీనితో తన ప్రియుడు డినోమోరియాకు దూరమై మరొక వ్యక్తికి దగ్గరయిందట. ఇదే విషయం బిపాసాను అడిగితే 'మా ఇద్దరి దారులు వేరు, మేమిద్దం ఇప్పటికీ మంచి స్నేహితులుగానే ఉన్నాము. ప్రేమ ఎప్పుడు ఎవరి మీద ఎలా కలుగుతుందో చెప్పలేము' అంటోంది. రకరకాల మనుషులతో స్నేహం చెయ్యడం నాకు ఇష్టం అని చెబుతోంది. పాపం డినో. (ఇంతకూ ఆ వ్యక్తి జాన్ అబ్రహామ్ కాదుకదా?)


హృదయం ఉద్వేగంతో ఉరకలెత్తడం ప్రారంభించింది-ఒక క్షణం- తను తన ప్రేయసి కాశ్మీర్ లోయల్లో విహరిస్తున్నట్లు - మరోక్షణం- గుల్మార్గ్ దారుల్లో పరుగులు తీస్తున్నట్లు-ఇంకో క్షణం ఊటీ కొండ చరియల్లో సంచరిస్తున్నట్లు-ఇలా రకరకాల కలలు కనడం మొదలు పెట్టాడు. తన దేవి గారి పరిష్వంగన క్షణం ఎప్పుడా-ఎపుడెపుడా అని ఉవ్విళ్ళూరడం మొదలు పెట్టాడు.

వినాయకం కలలు పండే ఆ శుభ గడియ-పెళ్ళి రోజు రానే వచ్చింది. రఘు సలహా మీద ఉత్తరాది పెళ్ళి కొడుకులా ముఖం కనపడకుండా పూల మాలలు అలంకరించుకుని పెళ్ళికి తరలి వెళ్ళాడు వినాయకం. తనకీ జన్మలో పెళ్ళి కాదని నిర్ధారించిన వారందరికీ చెంప దెబ్బ కొట్టినట్లుగా తనకీ పెళ్ళి కాబోతోందని చూపించాలని స్వంత ఖర్చు మీద రెండు హైటెక్ బస్సులను మాట్లాడి మరీ పెళ్ళికి తీసుకెళ్ళాడు వినాయకం.

వినాయకం లాంటి వ్యక్తిని పెళ్ళాడటానికి అంగీకరించిన ఆమె ఎలా ఉంటుందో-అసలీ

## ప్రీతీ కోరిక

సొట్టబుగ్గల సుందరి ప్రీతీజింతా ఇప్పటి వరకూ చాలా మందితో రొమేన్స్ చేసినా చివరకు పెళ్ళి చేసుకుని సెటిల్ అవ్వాలనే ఉద్దేశానికి వచ్చింది. నీకు కాబోయే భర్త ఎలా ఉండాలి అని అడిగితే 'తనపై తనకు నమ్మకం ఉన్నవాడు, సెన్సాఫ్ హ్యూమర్ ఉన్నవాడు' అంటోంది. ఇలాంటి వ్యక్తులు బాలీవుడ్‌లో దొరకరనే కాబోలు ఇటాలియన్ ప్రియుడితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతోంది.



పెళ్ళికి ఎలా అంగీకరించిదో-అందులోని మర్మం ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలంతో వినాయకం పిల్చిందే తడవుగా అందరూ పెళ్ళికి బయల్దేరారు.

పెళ్ళి తంతు ప్రారంభం అయింది. తెరసెల్లాకవతల వినాయకంకానికి అభిముఖంగా పెళ్ళి కూతుర్ని తెచ్చి కూర్చోపెట్టారు. తెరసెల్లా ఎపుడు లేస్తుందా? పెళ్ళి కూతుర్ని ఎప్పుడు చూస్తామా అన్న ఉత్కంఠతో వినాయకం పెళ్ళికొచ్చిన వారందరూ తపించి పోతున్నారు. వాళ్ళ కళ్ళన్నీ తెరసెల్లాకి అతుక్కుపోయాయి.

ఇవేమీ పట్టని వినాయకం పెళ్ళి కూతురు తరుపు వాళ్ళని బోల్తా కొట్టించి ఇంత కాలానికి పెళ్లి కొడుకుగా పీటల మీద కూచోగలిగినందుకు మురిసిపోతున్నాడు. ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ పురోహితుడు చెప్పింది చేస్తూ వధువు ముఖ దర్శనం కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నాడు వినాయకం.

తెరసెల్లా లేచింది-ఆత్రంగా ముందు కొరిగిన వినాయకం కరెంట్ షాక్ తిన్నట్లు కెవ్వున కేకేసి వెనక్కు విరుచుకు పడ్డాడు వినాయకం. కలలు కల్లలై వెక్కిరిస్తున్నట్లుగా ఎదురుగా దంతసుందరిలా పాడుచుకొచ్చిన పళ్ళతో-నల్లగా పోత పోసిన విగ్రహంలా దర్శనం ఇచ్చిన పెళ్ళి కూతుర్ని చూడగానే చిన్నగా ప్రారంభమైన ఆహుతుల నవ్వులు హాలును దద్దరిల్లజేశాయి.